PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 26, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 16 - మార్చి - 2026 , వెల రూ.5/-

## భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం



విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి

## నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి



మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు

ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది

ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది

అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్

## నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం..



### పెండింగ్ డీఏ విడుదల

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయం

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు

## కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

- బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు
- కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారు
- రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు
- రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శలు
- ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు



హైదరాబాద్: కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

## - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

- డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనం
- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు
- మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు
- ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుంది



అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.

## 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు

ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించింది

2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో..

కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవం



## నెతన్యాహును వెంటాడి చంపుతాం



ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది.

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ...

# టీడీపీపై షర్మిల ఫైర్



అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!



పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలు

# ఏపీలో నేటి నుండి "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!

రైతులకు అవగాహనా కార్యక్రమం

రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు

రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమం కోసం రైతులకు అవగాహన కల్పించడం కోసం మార్చి 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు అగ్రి టెక్, డీప్ టెక్ ద్వారా సాగు విధానాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నారు.

రైతులకు అవగాహనా కార్యక్రమం

ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రారంభమవుతుందని తెలుస్తోంది. రైతు సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఏపీలోని రైతులు ఎన్నో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాలవారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ అవగాహన కార్యక్రమంలో సూచనలు పొందనున్నారు.

## పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం



రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం

పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా

అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు - కాకాణి గోవర్ధన్ రెడ్డి



- పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారు
- డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.
- సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదు

# సోమవారం పిజిఆర్ఎస్
## ‘మీకోసం’ మరియు రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహణ
**- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.)సోమవారం (16-03-2026) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదే విధంగా డివిజన్ మండల కేంద్రంలో ‘మీకోసం‘ కార్యక్రమం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక), రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహించబడనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు..అర్జీదారులు తమ అర్జీలను వీవవనిశీఖఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే నమోదైన అర్జీల ప్రస్తుత స్థితి తదితర వివరాల కోసం 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) కు నేరుగా కాల్ చేయవచ్చని ఆమె సూచించారు.జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల స్థాయిలలో కూడా ‘మీకోసం‘, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్‌కు హాజరవుతారని చెప్పారు. తహశీల్దార్లు తమ ప్రధాన కార్యాలయాల నుంచి హాజరై ప్రజల అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు.అదే విధంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో కూడా అర్జీలను స్వీకరించే ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు మరింత మెరుగ్గా పౌర సేవలను 95523 00009 వాట్సాప్ నెంబర్ ద్వారా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# రాజకీయాల్లోకి నందమూరి కోడలు అలేఖ్య



అమరావతి, నేటి శుభోదయ ::: నందమూరి కుటుంబం నుంచి మరో వారసురాలు రాజకీయ అరంగేట్రం చేయబోతున్నారనే వార్తలు ప్రస్తుతం రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. దివంగత నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి త్వరలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారని సమాచారం. తారకరత్న మరణం తర్వాత నందమూరి కుటుంబం ఆమెకు పూర్తి అండగా నిలుస్తోంది. ముఖ్యంగా నారా లోకేశ్ కు ఆమె బంధువు కావడంతో, రాబోయే రోజుల్లో ఆమెకు పార్టీలో కీలక బాధ్యతలు దక్కే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది.

# కేంద్రప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం
## ఉల్లాస్ పథకం కింద మన రాష్ట్రం లో అక్షరాంధ్ర పేరుతో
**వయోజనుల ప్రాథమిక అక్షరాస్యత కార్యక్రమం**
**గత సెప్టెంబర్ నుండీ అమలు చేయడం జరుగుతుంది.**




బాపట్ల నేటి శుభోదయమార్చ్ 15 :ఈ కార్యక్రమంలో వెలుగు డి ఆర్ డి ఎ స్వయం సహాయక సంఘ సభ్యులు మరియు ఉపాధి హామీ శ్రామికుల లో చదువురాని వారిని గుర్తించి, ఈ విడత లో నమోదు చేసుకున్న వారికి చదవడం, రాయడం మరియు లెక్కలు చేసుకోవడం ఇలా రోజు వారి జీవితం లో వారికి ఉపయోగ పడేలా గత సెప్టెంబర్ నుండి తరగతులు నిర్వహించి, నేర్పించడం జరిగింది. ఈ అభ్యాసకులు ఈ నైపుణ్యాలను ఏ మేరకు సాధించారో అంచనా వేయడానికి, ఎన్ ఐ ఓ ఎస్ (జాతీయ సార్వత్రిక విద్యాలయ సంస్థ) మరియు ఎన్ ఎల్ ఎం ఏ(జాతీయ సాక్షరాతా మిషన్ అథారిటీ)వారు ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి( ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్ మెంట్ టెస్ట్ ) ను నిర్వహించడం జరుగుతుంది. ఈ పరీక్షను అన్ని సచివాలయాల పరిధిలో గుర్తించబడిన పరీక్షా కేంద్రాలలో 2867మంది అభ్యాసకులు పరీక్ష రాస్తున్నారు. ఈ పరీక్షా కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబూరావు , వయోజన విద్య అధికారులు, వెలుగు ఏపీఎం సురేష్ , సిసి లు పరిశీలించారు.

## పది పరీక్షా విద్యార్థులకు ‘ఆల్ ది బెస్ట్’ తెలిపిన జనసేన నాయకులు విన్నకోట సురేష్ తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు
**తీసుకురావాలని ఆకాంక్ష. భవిష్యత్ నిర్మాతలు**
**యువతే అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు సురేష్**



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 15 :బాపట్ల మార్చి 16 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో, విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయం సాధించాలని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ విద్యార్థినీ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ.. పది పరీక్షలు అనేవి విద్యార్థి జీవితంలో ఒక కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని, తాము చదువుకున్న పాఠశాలకు, పుట్టిన గడ్డకు, ముఖ్యంగా కన్న తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలి. ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాసి, జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి బాపట్ల ఖ్యాతిని చాటిచెప్పాలి“ అని ఆయన పిలుపునిచ్చారు. విద్యతోనే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని, ఉన్నత చదువుల ద్వారానే సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందవచ్చని వివరించారు. దేశం గర్వించే స్థాయికి ఎదగాలని, రాష్ట్ర దేశాభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, విజయాల వైపు అడుగులు వేస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా, ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ పట్టుదలతో పరీక్షలు రాయాలని విన్నకోట సురేష్ ఈ సందర్భంగా సూచించారు.

## గత మూడురోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 55వ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం చివరి రోజు ఆదివారం వైభవంగా నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 15:బాపట్లలోని పాత బస్టాండు వద్ద వేంచేసియున్న శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామీ వారి దేవాలయం శుక్రవారం స్వామి వారి పంచామృతాభిషేకం, శనివారం స్వామి వారి కళ్యాణం, పుష్పయాగం జరిగాయి.ఈ విశేష సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. కార్యక్రమంలో ముఖ్యంగా వక్కలగడ్డ శ్రీనివాసరావు, తోట కృష్ణ, పాతకోట లక్ష్మీ తదితర ప్రముఖులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నదాన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆధ్యాత్మిక శోభతో ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంగా మారింది. ఈ రోజు శాంతి హోమం పూర్ణాహుతి ,అన్న సంతర్పణ,ఉంజల్ సేవలు ఘనంగా జరిగాయని కమిటీ సభ్యులు, అర్చకులు జె.సోమయ్య, వి.శ్రీనివాసరావు, కె.మోహన శ్రీనివాస్, వి.సత్యంబాబు, వి.ఆర్.భార్గవలు తెలిపారు.

# హత్య కేసులో లొంగిపోయినా ముద్దాయి

### జగ్గంపేట పోలీస్ వారికి జిల్లా ఏస్పీ అభినందనలు

కాకినాడ జిల్లా, జగ్గంపేట మర్చి 15 నేటి శుభోదయ:జగ్గంపేట నియోజకవర్గం.జగ్గంపేట మండలం మన్యవారిపాలెం గ్రామంలో గత.27-02-2026 తేదీన ఉదయం పది.గంటలకు గెద్దం కన్నయ్య, తండ్రి: ఎర్రయ్య , 85 సంవత్సరములు, మన్యం వారి పాలెం గ్రామనికి చెందిన.అను ఆసామి తన మేకలను మేపుకొనుటకు గ్రామానికి దగ్గరలో ఉన్న పొలంలోకి వెళ్లి నట్లు, ఆరోజు మధ్యాహ్నం సుమారు రెండు గంటల నలభై ఐదు నిముషాలకు.అదే గ్రామానికి చెందిన దొడ్డ రాజు అనే ఆసామి గెద్దం కన్నయ్య కుమారుడైన గెద్దం బాబురావుకు ఫోన్ చేసి సదరు గెద్దం కన్నయ్య అదే గ్రామానికి చెందిన మీసాల రాజు అనే వ్యక్తి యొక్క పత్తి చేలో రక్తపు గాయములతో చనిపోయి ఉన్నట్లు చెప్పగా, ఫిర్యాది రిపోర్టుపై జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు , దర్యాప్తులో భాగంగా ఉప్పల శ్రీనివాస్ తండ్రి. నాగరాజు 33 సంలు, మన్యంవారిపాలెం గ్రామం, జగ్గంపేట మండలం అనువాని కదలిక లు అనుమానాస్పదంగా ఉండడంతో సదరు అనుమానితుని యొక్క సాంకేతిక ఆధారాలు సాక్షుల వాంగ్మూలంబట్టి నిర్ధారించుకుని, అతని కోసం కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో, పెద్దాపురం ఇంచార్జ్.డిఎస్పి.కె వి వి సత్యనారాయణ. పర్యవేక్షణలో జగ్గంపేట సిఐ. బి. తిరుపతి,జగ్గంపేట ఎస్ ఐ .టి రఘునాధరావు తన ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి సదరు ముద్దాయి కోసం వెతుకుచుండగా, సదరు ముద్దాయి తనను పోలీసు లు ఎలాగైనా అరెస్టు చేస్తారని భయంతో ఈ రోజు అనగా 15-03-2026 తేదీన మధ్యాహ్నం మన్యం వారి పాలెం విలేజ్ రెవిన్యూ అధికారి దగ్గర లొంగిపోయి, తాను చేసిన నేరం ఒప్పుకొనగా, సదరు విఆర్ఓ ముద్దాయితోను, అతని నేర ఒప్పుదల స్టేట్మెంట్ తోనూ జగ్గంపేట పోలీస్ స్టేషన్ కి వచ్చి జగ్గంపేట సిఐ.తిరుపతి సదర ముద్దాయిని, నేర ఒప్పుదల స్టేట్మెంట్ను పరిశీలించి. సదరు ముద్దాయిని సాంకేతిక ఆధారాలు, సాక్షులు వాంగ్మూలమును బట్టి సదరు ముద్దాయి ఉప్పల శ్రీను చనిపోయిన గెద్దం కన్నయ్య ఇంటిముందు గానే నివసిస్తున్నట్లు, ముద్దాయి మేకలు మేపుకునే విషయంలో, చనిపోయిన గెద్దం కన్నయ్య తో గొడవపడి చంపి వేసినట్లు నిర్ధారించుకుని జగ్గంపేట సీఐ తిరుపతి ముద్దాయి పైన .జతీ. చీశీ. 54/2026 ఖ/ం 103(1) దీచీూ/(302 ) సెక్షన్ ప్రకారం. కేసు నమోదు చేసి,రిమాండ్కు తరలించారు.

### ముద్దాయి దగ్గర సీజ్ చేసిన వస్తువులు

నేరం చేయుటకు ఉపయోగించిన కత్తి మరియు కర్ర.పోలీస్ వారు సిజ్ చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఏస్పీ బిందు మాధవ్ ఎంతో చాకచక్యంగా నిఘా ఉంచి.ఈ కేసులో ముద్దాయి ని పట్టుకున్న పెద్దాపురం ఇంచార్జ్ డీఎస్పీ కె.వి. వి.సత్యనారాయణ ను మరియు , జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. తిరుపతి ను. జగ్గంపేట సబ్-ఇన్స్పెక్టర్ టి. రఘునాధరావు మరియు వారి సిబ్బంది ని జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు

### మృతుని వివరాలు

గెద్దం కన్నయ్య, ం/శీ ఎర్రయ్య , /85 సంలు , జ/వెలమ, మన్యంవారిపాలెం గ్రామం,జగ్గంపేట మండలం

### ముద్దాయి వివరాలు

ఉప్పుల శ్రీనివాస్ ం/శీ నాగరాజు, పెద నాగరాజు, 33 సంలు జ/ యాదవ, మన్యంవారిపాలెం గ్రామం, జగ్గంపేట మండలం

## జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్ ఆదేశాలమేరకు వజ్ర పహార్ లో భాగంగా కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించిన జిల్లా పోలీసులు...



బాపట్ల నేటి శుభోదయమార్చి 15:కర్లపాలెం మండలం లోని కర్లపాలెంగ్రామంలో గౌడ పాలెం, రాజీవ్ నగర్ నందు కార్డాన్ అండ్ సెర్చ్.. సరైన ధ్రువ పత్రాలు లేని 26 మోటారు వాహనాలు సీజ్ ....బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల డి ఎస్ పి జగదీశ్ నాయక్ ఆధ్వర్యంలో బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ బి హరికృష్ణ, కర్లపాలెం ఎస్సై రవీంద్ర ఆదివారం 5 గంటల సమయంలో కర్లపాలెం పోలిస్టేషన్ పరిధిలోని గౌడ పాలెం, రాజీవ్ నగర్ నందు మాదక ద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా వజ్ర పహార్ లో భాగంగా కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను విచారించి సరైన ధ్రువ పత్రాలు లేని 26 వాహనాలను సీజ్ చేశారు .ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్ నందు సమాచారం ఇవ్వాలని,కొత్త వారికి ఇళ్ళు అద్దెకు ఇచ్చేముందు పూర్తిగా వారి వివరాలు తెలుసుకోవాలని బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ బి హరికృష్ణ, కర్లపాలెం ఎస్సై రవీంద్ర తెలిపారు....

# నేటి నుంచి పదవతరగతి పబ్లిక్ పరీక్షలు
**పరీక్షలకు సర్వం సిద్ధం గండేపల్లి వీజూ**

**విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపిన గండేపల్లి మండల విద్య అధికారి.నాయక్**

కాకినాడ జిల్లా, జగ్గంపేట మర్చి 15 నేటి శుభోదయ:జగ్గంపేట నియోజకవర్గం.గండేపల్లి మండలంలోని ముడు.పరీక్ష కేంద్రాల్లో 527 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారని మండల విద్య అధికారి. నాయక్ తెలిపారు. గండేపల్లి, మల్లేపల్లి, తాళ్లూరు హైస్కూళ్లలో పరీక్షల కోసం అన్ని వసతులు కల్పించామన్నారు. భద్రత కోసం పోలీసులకు, ఆరోగ్య పరంగా వైద్య సిబ్బందికి సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

# దాబాల్లో జోరుగా మద్యం సిట్టింగ్‌లు

కాకినాడ జిల్లా, సామర్లకోట మర్చి 15 నేటి శుభోదయ:రాజకీయ నాయకుల అండదండలతో చెలరేగిపోతున్న దాబా యాజమాన్యాలు తూతూ మంత్రంగా పోలీస్, ఎక్సైజ్ తనిఖీలుకాకినాడ జిల్లా సామర్లకోట పరిసర ప్రాంతాల్లోని రహదారుల పక్కన ఉన్న దాబాల్లో మద్యం సిట్టింగ్‌లు జోరుగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా సామర్లకోట ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న దాబాలతో పాటు పెద్దాపురంసామర్లకోట రోడ్డుపై ఉన్న అనేక దాబాల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా మద్యం సేవించే కార్యక్రమాలు సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.దాబాల్లో మద్యం తాగేందుకు ఎలాంటి అనుమతులు లేకపోయినా, గత కొంతకాలంగా కొందరు రాజకీయ నాయకుల అండదండలతో దాబా యాజమాన్యాలు నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం సిట్టింగ్‌లను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది వాహనదారులు బయట నుంచి మద్యం బాటిళ్లు తీసుకొచ్చి అక్కడే సేవిస్తున్నారని సమాచారం.మద్యం సేవించిన అనంతరం వాహనాలను అతివేగంగా నడుపుతూ రహదారిపై ప్రమాదాలకు కారణమవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదాల్లో ప్రాణనష్టం మాత్రమే కాకుండా పలువురు గాయపడుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని వారు చెబుతున్నారు. అంతంతమాత్రంగానే తనిఖీలు రహదారుల పక్కన ఉన్న దాబాల్లో మద్యం సేవనాన్ని అరికట్టేందుకు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. అయితే వాస్తవానికి మాత్రం అప్పుడప్పుడు తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.తనిఖీలకు ముందు సమాచారం దాబా నిర్వాహకులకు చేరడంతో వారు అప్రమత్తం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో దాబాల్లో మద్యం సిట్టింగ్‌లు జోరుగా సాగుతున్నప్పటికీ, పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.దాబా నిర్వాహకులు ఇచ్చే మామూళ్లకు కొందరు అధికారులు తలొగ్గి సక్రమంగా తనిఖీలు నిర్వహించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల వల్ల మద్యం మత్తులో వాహనాలు నడిపే ఘటనలు పెరిగి రోడ్డు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వయోజనుల పరీక్ష సెంటర్ల తనిఖీ



నేటి శుభోదయ వెలుగోడు :(నంద్యాల జిల్లా ప్రతినిధి నాగేంద్ర )అక్షరాంధ్ర కార్యక్రమం కింద చదువు లేని వయోజనులకు నిర్వహించిన పరీక్షల కేంద్రాలను స్పెషల్ ఆఫీసర్ హిరా నాయక్ ఆదివారం తనిఖీ చేశారు. వెలుగోడు మండలం లో నిరక్షరాస్యులైన పొదుపు సభ్యులకు , ఉపాధి హామీ కూలీలకు 3నెలలుగా శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరికి ఆదివారం మండలం లో 14 సెంటర్స్ లను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం జరిగింది.వెలుగోడు లో 5 పరీక్ష సెంటర్స్ లను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్స్ లను స్పెషల్ ఆఫీసర్ తో పాటు ఎన్ ఆర్జిఎస్ ఎపిడి వెంకట్రామిరెడ్డి ఎంపీ డిఓ మధుసూదన రెడ్డి, వెలుగు ఎపిఎం జైఈశ్వరమ్మ , ఉపాధి హామీ ఎపిఓ నాగజ్యోతి , సచివాలయం మండలం అధికారి చాశీద్ బాషా, ఈఓఆర్డి మురారి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న నగరి లో మెగా జాబ్ మేళా



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగరి :నగరి: నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 17వ తేదీ మంగళవారం నగరి ప్రభుత్వ డిగ్రీ & పిజి కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు గౌరవ శాసనసభ్యులు శ్రీ గాలి భానుప్రకాష్ గారు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.సుమారు 20 ప్రముఖ కంపెనీలు పాల్గొనే ఈ మేళాలో పదవ తరగతి నుండి ప్రొఫెషనల్ డిగ్రీల వరకు చదివిన అభ్యర్థులు హాజరుకావచ్చు. నియోజకవర్గంలోని ప్రతి సచివాలయ పరిధి నుంచి అర్హులైన యువత అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఇందుకు సంబంధించిన బ్రోచర్ ఎమ్మెల్యే విడుదల చ

## ఎస్ ఐ యం అర్జున్ రాజుకి గౌరవ సన్మానం చేసిన తాతకుంట్ల కూటమి నాయకులు



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్) :ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామములో ట్రాఫిక్ నిబంధనలు హెల్మెట్ వాడకం సైబర్ నేరాలపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్జున్ రాజు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాని చట్టావ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని మోసాల నుంచి రక్షించుకోవటం వంటి విషయాల గురించి వివరిచటం జరిగింది అనంతరం తాతకుంట్ల గ్రామ ప్రజలు ప్రముఖులు ఎస్సై అర్జున్ రాజు కి గౌరవ సన్మానించుకొని చట్ట వ్యతిరేక సంఘటనలకు దూరంగా ఉంటామని హామీ ఇస్తూ తాతకుంట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన పార్టీల పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

ఖమ్మం 17వ డివిజన్ అధ్యక్షులు ప్రతాని నర్సింహారావు గారి అధ్యక్షతన ఖమ్మం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా 3 టౌన్ ఇంచార్జ్ బాలగంగాధర్ తిలక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో 17వ డివిజన్ సమస్యలు కార్యకర్తలు నాయకుల మధ్య సమన్వయం మరియు డివిజన్ బూత్ స్థాయి లో కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు నాయకులకు ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , నరేష్ మోహన్ నాయుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమల ఆనంద్ , కోసూరి రమేష్ గౌడ్ , సత్యం , దిరిశాల శ్రీను , ముత్యం కొండల్ రావు , రెడ్డి , పద్మం వెంకటేశ్వర్లు , జానీ తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభం నగర మేయర్ పునుకొల్లు నీరజ,

ఖమ్మం :నగరంలోని బైపాస్ రోడ్, బ్యాంక్ కాలనీలో ఉన్న రఘు కాంప్లెక్స్‌లో స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఇంజనీరింగ్ మరియు మెడికల్ విద్యను భారత్‌లో అలాగే విదేశాల్లో అభ్యసించాలనుకునే విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించే లక్ష్యంతో ఈ కన్సల్టెన్సీ ప్రారంభించబడింది.ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఉన్నత విద్యలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటువంటి కన్సల్టెన్సీలు విద్యార్థులకు సరైన దిశలో మార్గదర్శకత్వం అందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణ సుధాకర్. పైడిపల్లి సత్యనారాయణ, పాల్గొన్నారు. అలాగే సంస్థ ప్రతినిధులు మధు నేహా విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యరసానిగూడెం గ్రామంలో ఉచిత చెవిముక్కుగొంతు వైద్య శిబిరం.

.జనవరి 15. (లోకల్ గైడ్). కట్టంగూర్ మండలం యరసానిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని చిన్మయి హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వైద్యులు డా. చెవుల శ్వేత ఆధ్వర్యంలో ఉచిత చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు . ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఆకిటి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆకిటి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం చాలా అవసరమన్నరు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్మయి హాస్పిటల్ వైద్య బృందానికి, డాక్టర్ శ్వేతకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు, గ్రామపంచాయితీ సిబ్బందికి, విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. చెవి, ముక్కు, గొంతు ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత యాదగిరి, ఉపాధ్యాయులు గాలి సంధ్యారాణి, తరాల పరమేశ్ యాదవ్, వార్డు సభ్యులు నామా సైదులు, గ్రామ పెద్దలు పులకరం నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, సుధాకర్, నాగార్జున, ఆశా వర్కర్ ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవం.

నూకల అభినవరెడ్డి

మహబూబాబాద్ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో - కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవరెడ్డి - ఘనంగా గంగమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవం.- గంగమ్మ ఆశీస్సులతో అంతా శుభమేమరిపెడ : మండలంలోని పురుషోత్తమాయ గూడెం గ్రామ శివారు ఆకేరు వాగు సమీపంలోని గంగమ్మ ఆలయం తృతీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభినవరెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి దీవెనలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గంగమ్మ దేవతకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో పురుషోత్తమాయ గూడెం గ్రామస్తులతో పాటు సీతారాం తండావాసులు, గ్రామ సర్పంచ్ వెన్నెల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలం రవీందర్ రెడ్డి, గంధసిరి అంబరీష, మెంచు అశోక్ కుమార్ గౌడ్, పటేల్ దుర్గయ్య, పిట్టల శీను, రజక శ్రీనివాస్,కళాధర్, రామ్మూర్తి, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సారపాక సర్పంచ్ ఉపసర్పంచ్

**వార్డు సభ్యులు నవ్యశ్రీ, సావిత్రిలకు అభినందనలు తెలిపిన సర్పంచ్ ఉపసర్పంచ్**

భద్రాద్రి జిల్లా, బూర్గంపాడు :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ ఆదివారం ప్రారంభించారు. సారపాక గ్రామపంచాయతీ 13వ వార్డు సభ్యురాలు పోతిరెడ్డి నవ్యశ్రీ, 14వ వార్డు సభ్యురాలు కొమరం సావిత్రి ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముందు ముత్యాలమ్మ గుడిలో పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి, అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ.

నేటి శుభోదయ

## సంపాదకీయం

# కార్పొరేట్ సంస్థలకు కళ్లెం

## (విశ్లేషణ)

ప్రభుత్వాల హవా తగ్గి కార్పొరేట్లు, గుప్పెడుమంది వ్యక్తులు రాజ్యాన్ని శాసించే స్థితి ప్రపంచమంతటా వచ్చి చాన్నాళ్లవుతోంది. ఇలాంటి స్థితిలో డిజిటల్ మార్కెటింగ్ చట్టం (డీఎంఏ) ఉల్లంఘనలకు పాల్పడినందుకు అమెరికన్ బడా టెక్ సంస్థలు యాపిల్, మెటా (ఫేస్‌బుక్)లకు భారీయెత్తున జరిమానా విధించి యూరోపియన్ యూనియన్ (ఈయూ) కొంత సాహసాన్ని ప్రదర్శించిందనే చెప్పాలి. యాపిల్ సంస్థకు **57** కోట్ల డాలర్ల (రూ. **4,868** కోట్లపైగా), మెటా సంస్థకు దాదాపు **23** కోట్ల డాలర్ల (రూ. **1,965** కోట్లు) ఈయూ పెనాల్టీ విధించింది. వచ్చే జూన్ చివరికల్లా యాపిల్ ఈయూ నిబంధనలకు భిన్నంగావున్న తన యాప్ స్టోర్ నిబంధనల్లో సవరణలు చేయకపోతే రోజువారీ జరిమానాలు మొదలవుతాయి. మెటా సంస్థ నిరుడు ఈయూ నోటీసు అందుకున్నాక దారికొచ్చి యాప్ స్టోర్‌లో మార్పులు తెచ్చింది. అందువల్ల పాత తప్పులకు మాత్రమే జరిమానా పడింది. ఈయూ తమపై కక్షసాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నదని ఆ రెండు సంస్థలూ ఆరోపిస్తున్నాయి. నిజానికి ఈ రెండు సంస్థలకు విధించిన జరిమానాలూ చాలా తక్కువన్న అభిప్రాయం యూరప్ ప్రజల్లోవుంది. మ్యూజిక్ స్ట్రీమింగ్‌లో నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ నిరుడు యాపిల్ సంస్థకు **205** కోట్ల డాలర్ల (రూ. **17,500** కోట్లపైమాటే), మెటా సంస్థకు **90** కోట్ల డాలర్ల (రూ. **7,685** కోట్లకుపైగా) జరిమానాలు విధిస్తున్నట్టు ఈయూ ప్రకటించింది. ఏడాదిగా ఆ సంస్థల వివరణను పరిశీలించే పేరిట తాత్సారం చేసి చివరకు తుది తీర్పు ప్రకటించింది. ఆ సంస్థలు మాత్రం ఇది కూడా అన్యాయమేనన్నట్టు భూమ్యాకాశాలు ఏకం చేస్తున్నాయి. వర్తమాన పరిస్థితుల్లో ఈయూ ఈ స్థాయి జరిమానాలు విధించటం ఒకరకంగా సాహసమనే చెప్పాలి. ఎందుకంటే అమెరికా అధ్యక్ష పీఠాన్ని ట్రంప్ అధిష్ఠించాక లెక్కలు మారిపోయాయి. సర్వరోగ నివారిణిగా ఆయన అధిక సుంకాల మోతమోగిస్తానంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రత్యేకించి అమెరికన్ టెక్ కంపెనీల జోలికి ఎవరొచ్చినా తాట తీస్తామంటున్నారు. మొన్న ఫిబ్రవరిలో ప్యారిస్‌లో జరిగిన కృత్రిమ మేధ సదస్సు సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈయూపై బాహాటంగానే అక్కసు వెళ్లగక్కారు. ఏఐ ప్రగతిని అడ్డుకునేలా యూరప్ వ్యవహ రిస్తున్నదని, అమెరికా బడా సంస్థలను అతిగా నియంత్రించే పోకడలు మానుకోవాలని హెచ్చరించారు. ఆయన ప్రత్యేకించి డీఎంఏ, డిజిటల్ సర్వీసెస్ చట్టం (డీఎస్ఏ)లను ప్రస్తావించారు కూడా. జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జీడీపీఆర్) సైతం తమకు సమ్మతం కాదని తెలిపారు. యూరప్ దేశాల్లో నిబంధనలు తమ వ్యాపార విస్తరణకూ, లాభార్జనకూ ఆటంకం కలిగిస్తున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నట్టు వాన్స్ వివరించారు. ఈ పోకడల్ని సహించబోమన్నారు. ఇదంతా గుర్తుంచుకుంటే ఈయూ తాజా నిర్ణయంలోని ఆంతర్యమేమిటో బోధపడుతుంది. కాకి పిల్ల కాకికి ముద్దన్నట్టు ఏటా కోట్లాది డాలర్లు పన్నుల రూపంలో చెల్లిస్తున్న తమ బడా సంస్థలంటే అమెరికాకు అభిమానంవుండొచ్చు. కానీ ఆ సంస్థలు రకరకాల నిబంధనల పేరిట సాధారణ వినియోగదారుల్ని పీల్చి పిప్పి చేస్తున్నా, దివాలా తీయిస్తున్నా వేరే దేశాల వారెవరూ మాట్లాడకూడదని ట్రంప్, వాన్స్ భావించటం తెంపరితనం తప్ప మరోటి కాదు. యాపిల్ యాప్ స్టోర్‌లో లభించే మ్యూజిక్ యాప్ తదితరాలపై అధికంగా వసూలు చేస్తున్నారని భావించే వినియోగదారులు నేరుగా తమ వద్ద కొనుగోలు చేయొచ్చని చెప్పే దెవలపర్ల సందేశం కనబడకుండా, ఆ యాప్‌కు నేరుగా తీసుకెళ్లే లింక్‌లు పనిచేయకుండా యాపిల్ నిరోధిస్తున్నది.ఇక మెటా అయితే తన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో లభ్యమయ్యే యాప్‌లు కావాలంటే వినియోగదారుల వ్యక్తిగత డేటా ఉపయోగించుకోవటానికి అనుమతించాలని షరతు విధిస్తోంది. అంగీకరించనివారికి ఆ యాప్‌లలో వాణిజ్య ప్రకటనలు కనబడేలా చేస్తోంది. అవి వద్దనుకుంటే నెలవారీ ఫీజు చెల్లించాలని డిమాండ్ చేస్తోంది. సాంకేతికతలు ఎంతగానో విస్తరించిన ఈ తరుణంలో బడా కార్పొరేట్ సంస్థలు వాటిపై ఆధారపడకతప్పని స్థితి జనాలకు కల్పించి చెల్లిస్తారా... చస్తారా అన్నట్టు పీక్కుతింటున్నాయి. ఈ స్థితిలో కీలెరిగి వాతపెట్టిన చందాన డీఎంఏ రంగప్రవేశం చేసింది. టెక్ కంపెనీలు ఉల్లంఘనలకు పాల్పడితే ఆ సంస్థల ప్రపంచ టర్నోవర్‌లో **10** శాతం, పదే పదే ఆ తప్పులు చేస్తూ పోతే ప్రపంచ టర్నోవర్‌లో **20** శాతం మేర జరిమానాలు విధించాలని చట్టం నిర్దేశిస్తోంది. కార్పొరేట్ సంస్థలకు వాతలుపెట్టి అనవసరంగా ట్రంప్ ఆగ్రహాన్ని చవిచూడటమెందుకని ఈయూ జంకుతున్న వైనం తాజా నిర్ణయంలో స్పష్టంగా కనబడుతోంది. వాటిపై చర్య తీసుకుంటున్నామన్న అభిప్రాయం యూరప్ ప్రజల్లో కలగాలి... అదే సమయంలో ట్రంప్ చేత చీవాట్లు తినకుండా, ఆయనగారిని మరీ నొప్పించకుండా గండాన్ని గట్టెక్కాలి అని ఈయూ భావిస్తోంది. అయితే మనకన్నా ఈయూ ఎంతో నయం. గుత్తాధిపత్య వ్యాపార ధోరణులను అరికట్టడానికున్న కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కఠినంగా ఉండలేకపోతున్నది. గూగుల్ సంస్థ పోకడలను అరికట్టడంలో ఎంతో కొంత విజయం సాధించినా అది చాలినంతగా లేదు. వినియోగదారులూ, స్థానిక పరిశ్రమలూ నిలువుదోపిడీకి గురికాకుండా... టెక్ సంస్థలైనా, మరే ఇతర సంస్థలైనా ఇష్టారాజ్యంగా వ్యవహరించకుండా ప్రభుత్వాలు పనిచేయాలి. అందుకు కావలసిన చట్టాలు తీసుకురావాలి. అనారోగ్యకర వ్యాపార పోకడలపై కఠినచర్యలుండాలి. బడా కార్పొరేట్ సంస్థలు తమ లాభాలను అపారంగా పెంచుకోవటం, అవి ప్రభుత్వాల్ని శాసించే స్థితికి ఎదగటం ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తుంది. అందుకే ఈయూ చర్యల్ని స్వాగతించాలి.


# కశ్మీర్‌కు పర్యాటక కళ

## శని, ఆదివారాల్లో పెరిగిన రద్దీ సురక్షితమేనంటున్న పర్యాటకులు

కశ్మీర్ నెత్తుటి మరకలను తుడుచుకుంది. పాశవిక దాడి తాలూకు చేదు అనుభవం నుంచి చూస్తుండగానే తేరుకుంది. పర్యాటకులను ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటోంది. దాడి నేపథ్యంలో భయాందోళనలతో లోయను వీడిన టూరిస్టులు ఇప్పుడు అక్కడికి తిరిగి వెళ్తున్నారు. ఉగ్ర దాడుల ఆందోళనలు పూర్తిగా తొలగకపోయినా దేశమంతా ఏకమై ఉందని చెప్పడానికి కశ్మీర్‌ను సందర్శిస్తున్నారు. శని, ఆదివారాల్లో కోల్‌కతా, బెంగళూరు సహా దేశంలోని పలు ప్రాంతాల నుంచి ప్రయాణికులు కశ్మీర్ చేరుకున్నారు. "కశ్మీర్ ఇప్పుడు సురక్షితంగా ఉంది, షాపులు, సందర్శన స్థలాలు అన్నీ తెరిచే ఉన్నాయి" అని వారు స్వయంగా చెబుతున్నారు. "లోయ మళ్లీ పర్యటాకులతో కళకళలాడుతోంది. కశ్మీర్ పర్యటనకు రండి' అని స్థానిక టూర్ ఆపరేటర్లతో పాటు ప్రభుత్వం కూడా పిలుపునిస్తోంది. ప్రఖ్యాత దాల్ సరస్సు ఆదివారం ఉదయం మళ్లీ సందడిగా మారింది. పర్యాటకులు షికారాల్లో విహారాన్ని, స్థానిక ఆతిథ్యాన్ని తనివితీరా ఆస్వాదిస్తున్నారు. కశ్మీరీల ఆతిథ్యం గొప్పగా ఉందంటూ కొనియాడుతున్నారు. ఉగ్ర దాడితో పర్యాటకం దెబ్బతినకుండా చూసుకుందామంటూ పిలుపునిస్తున్నారు.

### 'ఛలో కశ్మీర్' నటుడు అతుల్ కులకర్ణి

కశ్మీర్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు బాలీవుడ్ నటుడు అతుల్ కులకర్ణి ముందుకొచ్చారు. 'చలో కశ్మీర్' అంటూ ఆయన ఆదివారం ఉదయం పహల్గాం చేరుకున్నారు. పెద్ద సంఖ్యలో పర్యాటకులు కశ్మీర్‌ను సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. "కశ్మీర్ పర్యటన ప్రణాళికలను రద్దు చేసుకుంటే ఉగ్రవాదులు అనుకున్నది నెరవేరుతుంది. అది జరగకూడదు. పర్యాటకులు కశ్మీర్‌కు రావాలి" అని ఎక్స్‌లో పిలుపునిచ్చారు. 'చలో కశ్మీర్', 'టెర్రరిజాన్ని ఓడించండి', 'ఫీట్స్ ఇన్ కశ్మీర్' అంటూ హ్యాష్‌టాగ్‌లు జోడించారు. ఉగ్రవాదాన్ని ఓడించాలనే సందేశంతో కశ్మీర్లో రెండు రోజుల పాటు పర్యటిస్తానని కులకర్ణి చెప్పారు. ఇలాంటి కార్యకలాపాలు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలు పరస్పరం అర్థం చేసుకోవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కశ్మీరీ జీవన విధానాన్ని అర్థం చేసుకోవడానికి ఆసక్తిగా ఉన్న తమిళనాడుకు




చెందిన పర్యాటకుల బృందాన్ని పహల్గాంలో చూశానని, ఇలాంటి సంభాషణలు ప్రజల సన్నిహిత బంధాలను పెంపొందించడానికి, ఐక్యత, కరుణ సందేశాన్ని పంపడానికి కూడా సహాయపడతాయని ఆయన అన్నారు. పహల్గాంలోని బైసారన్ లోయలో మంగళవారం ఉగ్ర దాడి జరిగిన వెంటనే కశ్మీర్‌లోని హెూటళ్లు, హౌస్ బోట్ల టూరిస్ట్ బుకింగ్స్‌లో 80 శాతం వరకు రద్దవడం తెలిసిందే. వేలాది మంది పర్యాటకులు కశ్మీర్‌లో పర్యటనను అర్థాంతరంగా రద్దు చేసుకుని ప్రత్యేక విమానాలు, రైళ్లలో స్వస్థలాలకు చేరుకున్నారు.

### ఉగ్ర లక్ష్యం నెరవేర నీయొద్దు

"దుర్గా పూజ తర్వాత కశ్మీర్ పర్యటనకు బుకింగ్స్ చేసుకున్నాం. దాడితో షాకయ్యాం. కానీ స్థానికులతో మాట్లాడాక వెళ్లొచ్చని నిర్ధారించుకున్నాం. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో కశ్మీర్‌ను కచ్చితంగా పర్యటించాలనే వచ్చాం. భయపడి ఆగిపోతే ఉగ్రవాదుల లక్ష్యాన్ని నెరవేర్చిన వాళ్లమవుతాం అనిపించింది. అందుకే వచ్చాం' అని కోల్‌కతా నుంచి వచ్చిన ఓ యువతి తెలిపారు. "ఇప్పుడు కశ్మీర్ సురక్షితంగా ఉంది. గుల్మార్గ్, సోన్‌మార్గ్, తరువాత పహల్గాం కూడా వెళ్లాలనుకుంటున్నాం. కశ్మీర్ భారత్‌లో భాగం. మనం కశ్మీర్ సందర్శించడం స్థానికులకు సాయం చేసినట్టవుతుంది. అవసరముంది" అఈ విషాద సమయాల్లో మనమంతా ఒక్కటని చాటాల్సినని మరో యువకుడు నొక్కి చెప్పారు. "మేం దాడి తర్వాతే వచ్చాం. ఇప్పుడిక్కడ అంతా సాధారణంగానే ఉంది. చల్లటి వాతావరణాన్ని ఎంజాయ్ చేశాం' అని బెంగళూరుకు చెందిన దంపతులు చెప్పారు.

# మలబారు యాత్ర

వైకోం మహమ్మద్ బషీర్ తమ ఇంటిముందున్న వంగమామిడి చెట్టుకింద కూర్చుని రాసేవారట. ఆ చెట్టు గాలిని పీల్చే 'మా తాతకో ఏనుగుండేది', 'చిన్ననాటి నేస్తం', 'గోడలు' లాంటి ఆయన రచనలు ఊపిరి పోసుకున్నాయి. బషీర్ అభిమానులకు ఆ చెట్టును చూడటం గొప్ప సంతోషం. అంతేనా? ఆయన విన్న గ్రామ్‌ఫోన్ రికార్డు, ఆయన సేదతీరిన ఆరాం కుర్చీ కూడా ప్రత్యేకమే. బషీర్‌ను ఆయన జన్మించిన బేపూర్‌ను బట్టి బేపూర్ సుల్తాన్ అంటారు. ఆయన వస్తువులు, ఆయన జీవితాన్ని తెలియజెప్పే విశేషాలతో ఆ ఊళ్లో కేరళ ప్రభుత్వం ఒక మెమోరియల్ నిర్మిస్తోంది. బషీర్ క్లాసిక్ అయిన 'ప్రేమలేఖనం' నవలలో దంపతులు తమ చిన్నారికి పెట్టుకున్న ఆకాశమిఠాయి పేరునే ఈ స్మారక కేంద్రానికి ఉంచారు. ఒక రచయితకు మెమోరియల్ నిర్మించడం దానికదే విశేషమే అయినా, నిత్య సాహిత్య రాష్ట్రమైన కేరళ తన సాహిత్య స్పృహను మరో స్థాయికి తీసుకెళ్లింది. రచయితల మెమోరియల్స్‌ను కలుపుతూ దేశంలోనే తొట్టతొలి సాహిత్య యాత్రకు శ్రీకారం చుడుతోంది. 'మలబార్ లిటెరరీ టూరిజం సర్క్యూట్' పేరుతో ఈ యాత్ర కోళికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాలను కవర్ చేస్తుంది. మలయాళ సాహిత్యంలో ప్రాచీన కవిత్రయంలో ఒకరిగా పిలిచే, ఆధునిక మలయాళ సాహిత్య పితామహుడిగానూ కొలిచే 16వ శతాబ్దపు కవి, భాషావేత్త తుంచాత్తు రామానుజన్ ఎలుత్తాచ్చన్ గ్రామమైన తుంజన్ పరంబు మలబారు ప్రాంతంలోనే ఉంది. విజయదశమి రోజున చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల అక్షరాభ్యాసం కోసం ఈ గ్రామాన్ని దర్శించుకుంటారు. ఈ మలబారు ప్రాంతంలోనే జ్ఞానపీఠ పురస్కార గ్రహీత ఎం.టి.వాసుదేవన్ నాయర్‌బీ రచయిత, కార్టూనిస్ట్ ఒ.వి.విజయన్‌బీ ప్రఖ్యాత యాత్రాసాహిత్య కర్త ఎస్.కె.పొట్టెక్కాట్‌బీ మరో కవి, జ్ఞానపీఠ గ్రహీత అఖితం అచ్యుతన్ నంబూద్రి లాంటివారి స్మారక కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి. ఇవి భిన్న దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. వాటన్నింటినీ అభిమానులు కలయదిరిగేలా, రచయితల పుస్తకంలో ప్రాణం పోసుకున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా అనుభవించేలా, మానవ ఉద్వేగాలన్నీ కాగితాల్లోకి ఎలా బదిలీ అయ్యాయో తెలుసుకునేలా కేరళ పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. 2021లోనే ఈ ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు జరపగా, ఈ సంవత్సరం మధ్యకల్లా దీన్ని ప్రారంభించే అవకాశం ఉంది. కోళికోడ్‌ను యునెస్కో భారతదేశ తొట్టతొలి సాహిత్య నగరంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ వల్ల ఆ నగర ఘనత మరింతగా ఇనుమడిస్తుంది. లండన్‌లోని షేక్స్పియర్ స్మారక కేంద్రాన్ని ఏటా పాతిక లక్షల మంది సందర్శిస్తారు. యూకేలో భిన్న లిటెరరీ సర్క్యూట్స్, వాటికి తగిన ఏర్పాట్లు ఉన్నాయి. దక్షిణ అమెరికాలోని కొలంబియాలో మ్యూజియంగా మార్చిన గాబ్రియేల్ గార్సియా మార్క్వేజ్ ఇల్లు, ఆయన చదివిన పాఠశాల, ఆయన వెళ్లిన గ్రంథాలయం... ఇలా ఆయన 'వన్ హండ్రెడ్ ఇయర్స్ ఆఫ్ సాలిట్యూడ్'కు ప్రేరణగా నిలిచిన అన్ని ప్రదేశాలను కలుపుతూ ప్రయాణించవచ్చు. ప్రముఖ మలయాళ సాహిత్యకారులకు కూడా జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు ఉంది. వీళ్ల రచనలు భిన్న భారతీయ



భాషలతో పాటు, ఆంగ్లం, ఇతర ప్రపంచ భాషల్లోకి అనువాదమయ్యాయి. దానికి తగ్గ ఉత్సాహం, ప్రోత్సాహం అక్కడ ఉన్నాయి. అందుకే సందర్శకులు భిన్న ప్రాంతాల నుంచి వచ్చే అవకాశం ఉంది. మరి తెలుగు రచయితల పరిస్థితి ఏమిటి? ముందు తెలుగు రచయితలను తెలుగువాళ్లకు పరిచయం చేయడమే పెద్ద సవాలు కావొచ్చు. వైజాగ్ వైపు వెళ్లే కొందరు సాహిత్యాభిమానులు ప్రత్యేకించి భీమిలి వెళ్తొస్తారు చలం ఇంటి కోసం. విజయనగరం వైపు పోయేవాళ్లు గురజాడ గృహాన్ని దర్శించవచ్చు. అదే విశాఖపట్నానితో ముడిపడిన శ్రీశ్రీ, రావిశాస్త్రిలను ముడేస్తూ, అటుగా శ్రీకాకుళంలోని కథానిలయంతో కరచాలనం చేసేలా ఉత్తరాంధ్ర సాహితీయానం చేయగలిగితే ఎలా ఉంటుంది? పోతన, దాశరథి, కాళోజీ లాంటి వాళ్లను తలుచుకోగలిగే వరంగల్ సాహిత్య టూర్ ఎందుకు ఉండకూడదు? రచయితలను ప్రాంతాల వారీగానో, జిల్లాల వారీగానో అనుసంధానం చేసే సాహిత్య టూర్లను ఆశించడం తెలుగు నేల మీద మరీ అత్యాశా? కానీ ఎంతమంది రచయితలకు మెమోరియల్స్ ఉన్నాయి? కనీసం విగ్రహాలైనా ఉన్నాయా? కువెంపు విమానాశ్రయం (శివమొగ్గ) అని కన్నడవాళ్లు పెట్టుకున్నట్టుగా తెలుగు నేల మీద అలా ఒక రచయితకు గౌరవం దక్కుతుందా? ప్రాచీన ప్రపంచంలో ఈజిప్టులోని అలెగ్జాండ్రియా లైబ్రరీ ఒక జ్ఞానధామం. క్రీ.పూ. మూడో శతాబ్దానికి చెందిన ఇది ఆ కాలపు గొప్ప పండితులందరికీ నిత్య సందర్శనా స్థలం. అమెజాన్ కంపెనీ తన వర్చువల్ అసిస్టెంట్‌ను ప్రారంభించినప్పుడు దాని పేరును అలెగ్జాండ్రియాకు నివాళిగా ఎన్నుకుంది. అట్లా 'అలెక్సా' చాలామంది జీవితాలకు చేరువైంది. సాహిత్యంతో పరిచయం లేదనుకునేవాళ్లు కూడా దాని ఫలాలను ఇంకో రూపంలో అనుభవిస్తూనే ఉంటారు. 'పోషణ, ఆవాసం, సాహచర్యం తర్వాత ఈ ప్రపంచంలో మనకు అత్యంతగా కావాల్సింది కథలు' అంటాడు ఫిలిప్ పుల్‌మాన్. 'రచయితలో కన్నీళ్లు లేకపోతే పాఠకుడిలో కన్నీళ్లు లేవు. రచయితలో ఆశ్చర్యం లేకపోతే పాఠకుడిలో ఆశ్చర్యం లేదు' అంటాడు రాబర్ట్ ఫ్రాస్ట్. రచయితలో ఉన్నదే పాఠకుడికి అందుతుంది. రచయితలో ఉన్నదంతా కూడా పాఠకుడికి బదిలీ అవుతుంది. సాహిత్యం అనేది మన అంతరాత్మలను వెలిగించే అదృశ్య దివ్వె. అందుకే సాహిత్య సృష్టికర్తలను తలుచుకునే ఏ ప్రయత్నం అయినా ప్రాధాన్యత కలిగినదే, దానికోసం తీసుకునే ఏ చొరవైనా విలువైనదే!

# పంచాయతీల బలోపేతానికి చర్యలేవి?




చారిత్రకంగా భారతదేశంలో మొట్టమొదట చోళుల పరిపాలన వ్యవస్థ 'స్వయం పరిపాలన'కు నాంది పలికింది. స్వాతంత్ర్య అనంతరం మన దేశంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా స్థానిక స్వపరిపాలన కోసం మూడంచెల 'పంచాయతీరాజ్ వ్యవస్థ'ను ఏర్పాటు చేయడం జరిగినది. ఇది కిందిస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది. అదే విధంగా స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష వేదికగా నిలిచింది. భారత దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే.. గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని ఆకాంక్షిస్తూ భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 1952లో సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని(సిడిపి) ప్రారంభించింది. తదుపరి జాతీయ విస్తరణ సేవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం లేకపోవడంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమం, జాతీయ విస్తరణ సేవాపథకం క్షేత్రస్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయాయి. వీటి అమలు విధానాన్ని అధ్యయనం చేసి వాటిని మరింత పటిష్టం చేయడానికి అవసరమైన సూచనల కోసం భారత ప్రభుత్వం 1957లో బల్వంతరాయ్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ సూచించిన ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానమే నేటి మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థకు దారితీసింది. తదుపరి అనేక కమిటీల సిఫార్సుల మేరకు బలమైన మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా, రెండవది ఆంధ్రప్రదేశ్. ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో స్థానిక సంస్థల పరిపుష్టం చేయడానికి 73 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. దీనిని 1993, ఏప్రిల్ 24 నుంచి అమలు చేయడం జరిగింది. భారత ప్రభుత్వం అధికారికంగా 2010 నుండి ప్రతి ఏటా ఈ రోజు 'జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం' గా నిర్వహించడం జరుగుతుంది. ఈ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగం 9వ భాగంలో పంచాయతీల పేరుతో ఒక కొత్త అధ్యయనం చేర్చి అధికరణ 243ఎ నుండి 243ఒ వరకు నిబంధనలు పొందుపరిచారు. అదే విధంగా రాజ్యాంగంలో 11 షెడ్యూల్ అదనంగా చేర్చి, పంచాయతీరాజ్ సంస్థలు నిర్వర్తించాల్సిన 29 విధులను కూడా పొందుపరచారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో40వ అధికరణం ఆచరణీయ కార్యక్రమానికి నిదర్శనంగా పంచాయితీ రాజ్ వ్యవస్థను పేర్కొనవచ్చు. 73వ రాజ్యాంగ సవరణ పంచాయతీ వ్యవస్థకు రాజ్యాంగపరమైన హెూదా కల్పించడం జరిగింది. దీనిని మొదట అమలుపరిచిన రాష్ట్రం మధ్యప్రదేశ్. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో మండల పంచాయతీ, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. వీటి సభ్యులందరూ ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. పంచాయతీరాజ్ వ్యవస్థ మౌలిక విభాగం గ్రామం. గ్రామస్థాయిలో గ్రామసభలు రాష్ట్ర శాసనసభ నిర్దేశించిన విధంగా నిర్వహించబడతాయి. గ్రామసభలు గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించి ఆమోదిస్తాయి. గ్రామపంచాయతీ పౌరసరఫరాల కల్పన, మంచినీటి సరఫరా, పరిశుభ్రత, వీధిదీపాల నిర్వహణ, రోడ్లు, జననమరణాలు నమోదు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం లాంటి అనేక అంశాలను నిర్వహించడం జరుగుతుంది. పంచాయతీ వ్యవస్థ ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషించినా, క్షేత్ర స్థాయిలో అనేక వైఫల్యాలను చవిచూడడం జరుగుతున్నది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామసభలే నిర్వహించాలి. కానీ ఆచరణలో జరగడం లేదు. ఆర్థిక వనరుల కొరత స్థానిక సంస్థల స్ఫూర్తిని నీరుగారుస్తున్నాయి. మహిళలకు బలహీనవర్గాల వారికి చట్టపరంగా సముచిత ప్రాధాన్యత కల్పించినప్పటికీ ఆచరణలో ఆశించినమేరకు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారు. దీనికిగల కారణం తరతరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయాలు, కుల వ్యవస్థ, పురుషాధిపత్యం అని పేర్కొనవచ్చు. పేదరికం, నిరక్షరాస్యత, రాజకీయ చైతన్యం లేకపోవడం వల్ల స్థానిక సంస్థల పనితీరుకు అడ్డంకిగా మారుతున్నాయి. పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులో రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వడం వలన కూడా రాష్ట్రప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం, ఆర్థిక సంఘం సిఫార్సులను కూడా బేఖాతరు జరుగుతుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలోనీ లోపాలను సవరించి మరిన్ని అధికారాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 రూపొందించడం జరిగింది. ఆచరణలో మాత్రం పటిష్టంగా ముందుకుపోవడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గత సంవత్సర కాలంనుంచి పంచాయతీ ఎలక్షన్లు జరగడం లేదు. దీంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కూడా రాక పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతున్నది. 11వ షెడ్యూల్లో పొందుపరిచిన అంశాలను పూర్తిగా స్థానిక సంస్థలకు బదిలీ జరగకపోవడం వలన వాటి పనితీరు దెబ్బ తింటున్నది. గ్రామస్థాయిలో ప్రభుత్వం నెలకొల్పిన అనేక సంఘాలు, కమిటీలు సమాంతర వ్యవస్థలుగా మారి పంచాయతీలను బలహీనపరిస్తున్నాయి. ఈ మధ్య పంచాయతీ పాలకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న రాజకీయ జోక్యం వలన పాలకవర్గం ప్రభుత్వ ప్రతినిధులకు అనుచరులుగా మారి పంచాయతీల స్వతంత్రను దెబ్బ తీస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల పనితీరును బలోపేతం చేయడానికి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిత్వ శాఖ పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా దేశంలో ప్రతి జిల్లాలో జిల్లా ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేసి, పంచాయితీలకు అన్ని అధికారుల బదిలీ చేసి రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయ నిధులను కేంద్రం మంజూరు చేయాలన్నది. పంచాయతీలకు పలు అంశాలపై పన్నులు విధించే అధికారం కల్పించాలని, ఇ - పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది. అదే విధంగా రెండో పరిపాలనా సంస్కరణల సంఘం కూడా అనేక సూచనలు చేసింది. ఇది స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ స్వయం ప్రతిపత్తి కల్పించడమే కాకుండా, స్థానిక సంస్థలకు జవాబుదారీగా ఉన్నాయి. వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు పరచి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. అప్పుడే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది.



# అనర్థాలు తప్పవు జాగ్రత్త..!

పోషకలోపంతో బాధపడేవారు, శరీరానికి కావాలసిన పోషకాలను అందించడానికి.. చాలా మంది మల్టీవిటమిన్ మందులు వేసుకుంటూ ఉంటాయి. అయితే, మల్టీవిటమిన్ ట్యాబ్లెట్స్ ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. మన శరీరానికి విటమిన్లు అవసరం అయినప్పటికీ.. సమతుల్య, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి వాటిని తగిన మొత్తంలో తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాహారాన్ని నిర్లక్ష్యం చేస్తే.. మల్టీవిటమిన్లపై ఆధారపడటం ఏమాత్రం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
మల్టీవిటమిన్లు అతిగా వాడితే.. ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం.
విషపూరితం కావచ్చు.. మల్టీవిటమిన్ ట్యాబ్లెట్స్ ఎక్కువగా వాడితే.. విటమిన్ వంటి కొవ్వులో కరిగే విటమిన్లు శరీరంలో పేరుకుపోతా యి. ఇవి అతిగా తీసుకుంటే విషపూరితం కావచ్చు.
ఉదాహరణకు విటమిన్ ఏ అతిగా తీసుకుంటే.. మైకము, వికారం, చర్మంలో మార్పులు వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ సమస్య తీవ్రం అయితే.. లివర్ దెబ్బతింటుంది, ఎముకలు నొప్పికి కారణం కావచ్చు.
జీర్ణ సమస్యలు ఎదురవుతాయి.. మల్టీవిటమిన్‌లతో మీ శరీరాన్ని ఓవర్‌లోడ్ చేస్తే.. జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. కొన్ని విటమిన్లు, మినరల్స్ అధిక మోతాదులో తీసుకుంటే.. ముఖ్యంగా ఐరన్, జింక్ వంటివి వికారం, కడుపులో తిమ్మిరి వంటి జీర్ణాశయాంతర సమస్యలను కలిగిస్తాయి. వేరే మందులతో రియాక్ట్ అవుతాయి.. కొన్ని విటమిన్లు, మినరల్స్.. వేరే మెడికేషన్‌తో రియాక్ట్ అయ్యే అవకాశం ఉంది. ఉదాహరణకు, విటమిన్ రక్తాన్ని పల్చగా మార్చే మెడిసిన్ రియాక్షన్‌లో జోక్యం చేసుకుంటుంది. కాల్షియం కొన్ని యాంటీబయా టిక్స్ శోషణను ప్రభావితం చేస్తుంది. ఇలాంటి రియాక్షన్స్‌ను నివారిండానికి.. అవి వాడే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మేలు.
హైపర్విటమినోసిస్.. మన శరీరంలో ఏదైనా విటమిన్ స్థాయి ఎక్కువగా ఉంటే.. దాన్ని హైపర్విటమినోసిస్ అంటారు. ఆ విటమిన్ మీద ఆధారపడి.. వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఉదాహరణకు, విటమిన్ 6 ఎక్కువైతే.. తిమ్మిరి, జలదరింపు వంటి నాడీ సంబంధిత సమస్యలు ఎదురవుతాయి.
రక్తస్రావం ప్రమాదం.. మన శరీరంలో విటమిన్ ఎక్కువైతే.. రక్తం గడ్డకట్టడంలో జోక్యం చేసుకుం టుంది. ఇది రక్తస్రావం రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తం పలుచపడటానికి మెడిసిన వాడేవారిలో, రక్తం గడ్డకట్టే సమస్య ఉన్నవారికి.. ఇది మరింత ప్రమాదక రంగా మారే అవకాశం ఉంది. పోషక అసమతుల్యతకు దారితీస్తుంది.. ఒక పోషకాన్ని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల.. కొన్నిసార్లు ఇతరుల పోషకాల అసమ తుల్యతకు దారితీస్తుంది. ఉదాహం ణకు, అధిక మొత్తంలో కాల్షి యం తీసుకోవడం వల్ల మెగ్నీషి యం సమతుల్యత దెబ్బతింటు ంది, ఇది కండరాల తిమ్మిరి, గుండె దడ వంటి లక్షణా లకు దారితీస్తుంది.

# అలసందలు తింటే ఈ సమస్యలు దూరం..

అలసందలు.. చాలా మంది వీటిని వాడతారు. వీటితో స్నాక్స్ చేయొచ్చు. పప్పు, కూరలు, గారెలు ఇలా ఎన్నో విధాలుగా తీసుకుంటారు. వీటితో పాటు కూడా ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. అలసందలు.. వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే, మిగతా గింజల్లో వీటిని ఎక్కువగా తినరు. కాబట్టి, కానీ, వీటిలోని పోషకాలు శరీరానికి చాలా మంచిది. అయితే, వీటిని ఎలా తినాలి. తింటే ఏయే లాభాలు ఉన్నాయో తెలుసుకోండి.
అలసందలు.. అలసందల్లో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫోలేట్, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. ప్రేగు కదలికలు మెరుగ్గా చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. వీటిలో కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సడెంట్స్ పుష్కలంగా ఉంటాయి.
కంటి చూపు.. విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్స్ బిలు సమృద్ధిగా ఉంటాయి. దీని వల్ల కంటి చూపు మెరుగ్గా చేసే విటమిన్ పుష్కలంగా ఉంది. ఇది కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా వయసు పెరిగా వచ్చే కంటి సమస్యల్ని దూరం చేస్తుంది.
బరువు తగ్గడం.. క్యాలరీలు తగ్గించుకోవాలనుకునేవారికి అలసందలు బెస్ట్. ఎందుకుంటే



ఇందులో కేలరీలు తక్కువగా ఉం టాయి. ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల జీవక్రియ మెరుగ్గా ఉండి ఊబకాయాన్ని తగ్గిస్తుంది.
కండరాల ఆరోగ్యానికి.. అలసందల్లో ప్రోటీన్ ఉంటుంది. దీనిని తీసుకుంటే రోజువారీ ప్రోటీన్ అందుతుంది. కండరాల ఆరోగ్యానికి,



యాంటీ ఆక్సిడెంట్స్ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి దీర్ఘకాలిక మంటను తగ్గిస్తుంది. సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. వీటిని ఎక్కువగా తీసుకుంటే కార్డియో వాస్కులర్ హెల్త్ బావుంటుంది. అలసందల్లో కొవ్వు తక్కువగా ఉంటుంది. వీటిని తింటే గుండెకి చాలా మంచిది. రక్తపోటుని తగ్గిస్తుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి

పెరుగుదలకి చాలా మంచిది.
గుండె సమస్యలకి.. అలసందలు తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో



ఖనిజాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా పనితీరుకి చాలా మంచిది. వీటిని ఉడకబెట్టి బ్రేక్‌ఫాస్ట్ టైమ్‌లో తీసుకోవచ్చు. గ్రేవీ, కూరల్లా చేయొచ్చు. గుగ్గిల్లా తినొచ్చు. సూప్‌లో కూడా యాడ్ చేసుకోవచ్చు. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.


# కలోంజిని ఇలా తింటే...

బరువు తగ్గే విషయంలో చాలా మంది ట్రై చేస్తుంటారు. అలాంటప్పుడు కొన్ని ఫుడ్స్‌ని డైట్‌లో యాడ్ చేయాలి. వెయిట్ లాస్ అవ్వాలనే కోరిక చాలా మందికి ఉంటుంది. అందుకోసం మొదట ఫుడ్ తగ్గించడం, తర్వాత ఎక్సర్‌సైజ్ చేయడం ఇలాంటివి చేస్తుంటారు. వీటిపై కాస్తా విరక్తి వచ్చి సులభంగా తగ్గేందుకు ఆల్టర్నేటివ్స్ గురించి వెతుకుతుంటారు. అలాంటి ఫుడ్‌లో కలోంజి ఒకటి. మరి కలోంజిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఈ ఆర్టికల్‌లో తెలుసుకోండి.
కలోంజి.. వీటినే నల్ల జీలకర్ర అంటారు.





ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు, విటమిన్ ఎ, సి, కె, ఐరన్, పొటాషియం, ఫాస్పరస్‌లో ఉంటాయి. ఇవే కాకుండా, ఫైటో స్టెరాల్స్ ఉంటాయి. వీటిని తీసుకుంటే బరువు తగ్గుతారని చెబుతారు. అయితే, ఎలా తీసుకుంటే బరువు తగ్గుతారో తెలుసుకుందాం.
ఎలా పనిచేస్తుంది.. ఈ గింజల్లో ఫైటో కెమికల్స్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఆకలి తగ్గడమే కాకుండా అదనపు కొవ్వు తగ్గుతుంది. దీంతో బరువు ఈజీగా తగ్గుతుంది.
ఎలా తాగాలి.. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేసేందుకు నల్ల జీలకర్రని పొడి చేసి పావు చెంచా తీసుకోవాలి. దీనిని గోరువెచ్చని నీటిలో కలపండి. తర్వాత అందులో చెంచా తేనె, అర చెంచా నిమ్మరసం కలపాలి. దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా వరకూ రిజల్ట్ ఉంటుంది.
రెండో విధానం.. ఓ కప్పులో 10 నుంచి 15 సోంపు గింజల్ని కలపాలి. కొద్దిగా నిమ్మరసం కలిపి 2, 3 గంటలు కలిపి ఉంచాలి. తర్వాత దానిని రెండు సార్లు తీసుకుంటే మంచి రిజల్ట్ ఉంటుంది.




ఇలా కూడా.. ఓ స్పూన్ కలోంజి సీడ్స్ తీసుకుని గోరువెచ్చని నీటిలో కలిపి తాగాలి. దీని వల్ల చాలా వరకూ బరువు తగ్గుతారు. రాత్రి పడుకునే ముందు ఓ స్పూన్ కలోంజి సీడ్స్‌ని ఓ గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నిద్ర లేవగానే ఈ నీటిని తాగండి. దీని వల్ల చాలా వరకూ బరువు తగ్గుతారు.

# చలిలో చర్మం పొడిబారదు..



చలికాలంలో చాలా మంది చర్మం పొడిబారుతుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది. అవేంటో తెలుసుకోండి.
చలికాలం రాగానే చాలా మంది చర్మ సమస్యలు ఎదుర్కొంటారు. చర్మం, పెదాలు, పాదాలు పగలడం వంటి సమస్యలతో బాధపడ తారు.
చలి పెరగ డం వల్ల చర్మం పొడిగా మారి దురద ఇతర సమస్యలకి కారణమవుతుంది. దీని నుంచి బయటపడేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి. కొబ్బరినూనెలో గొప్పగుణాలు ఉంటాయి. ఇందులో ఎమోలియెంట్స్ చర్మ కణాలను మెరుగ్గా చేసి మృదువుగా చేస్తాయి. కొబ్బరి నూనెలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని తేమ, మృదువుగా చేస్తాయి. చలికాలంలో చర్మానికి నూనె రాసి పది నిమిషాల తర్వాత స్నానం చేయడం మంచిది.
పెట్రోలియం జెల్లీ.. పెట్రోలియం జెల్లీ ప్రోడక్ట్స్ పొడి చర్మాన్ని తగ్గిస్తాయి. ఈ వాసెలిన్ రాయడం వల్ల చర్మంపై ఓ లేయర్‌లా మాయిశ్చరైజేషన్ వస్తుంది. ఇది చర్మాన్ని పొడి బారే సమస్యని తగ్గిస్తుంది. చర్మాన్ని కాపాడుతుంది. దీంతో చర్మంపై పాచెస్ రాకుండా చూస్తాయి.
ఈ నీరు వద్దు.. పొడి చర్మానికి మరో కారణం క్లోరినేటెడ్, కెమికల్ ప్రాసెస్డ్ వాటర్. కాబట్టి, ఈ నీటిని అవాయిడ్ చేస్తే పొడి చర్మ సమస్య నుండి తప్పించుకోవచ్చు.
టెంపరేచర్.. పొడి చర్మం నుండి ఉపశమనం పొందడానికి మీరు స్నానం చేసే నీటి ఉష్ణోగ్రతని సరిగా చేయాలి. పెరిగిన చలితో వేడి వేడి నీటితో స్నానం చేస్తారు. దీని వల్ల చర్మం మరింత పొడి బారుతుంది. కాబట్టి, మరీ ఎక్కువగా వేడి ఉండకుండా గోరువెచ్చగా ఉండేలా చూడండి.
యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3.. యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3.. చర్మం పొడిగా ఉండకుండా ఉండేందుకు కొన్ని ఫుడ్స్ తీసుకోవాలి. మయో క్లినిక్ ప్రకారం, చర్మం ఆరోగ్యంగా కనిపించేలా చేసే ఒమేగా 3 ఫుడ్స్ ఎక్కువగా తినాలి. పొడి చర్మం ఉంటే.. చర్మం పొడిగా ఉన్నప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఈ టైమ్‌లో చాలా వరకూ ఉన్ని బట్టలు వేసుకోవడం మంచిది. దీని వల్ల చర్మం పొడి వాతావరణానికి ఎక్కువగా బహిర్గతమవ్వదు. అదే విధంగా చర్మాన్ని ఇబ్బంది పెట్టే స్కిల్క్ వంటి బట్టలు వేసుకోవద్దు. ఇక వీటితో పాటు హ్యూమిడి ఫైయర్ వాడడం, చేతులకి గ్లౌజెస్ వాడడం మంచిది. సాక్సులు వాడాలి. చర్మాన్ని ఎక్కువగా చలికి బహిర్గతవ్వనివ్వొద్దు. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధి ంచిన ఏ సమస్య ఉన్నా వైద్యు లను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# యాసిడ్ రిఫ్లక్స్ తగ్గాలంటే..



యాసిడ్ రిఫ్లక్స్.. దీన్ని గ్యాస్ట్రో-ఓసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి అని కూడా పిలుస్తారు. ఇది చాలామంది ఎదుర్కొనే సాధారణ జీర్ణ సమస్య. కడుపులో యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి వచ్చి గొంతు, ఛాతీలో మంటను కలగిస్తుంది.. ఈ చికాకునే యాసిడ్ రిఫ్లక్స్ అంటారు. లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, మసాలాలు, కారం ఎక్కువగా తీసుకోవడం వంటి కారణాలు వల్ల.. యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఎదురవుతుంది. దీని వల్ల గొంతులో మంటగా ఉంటుంది, నోట్లో యాసిడ్ కనిపిస్తుంది, కడుపు నొప్పిగా ఉంటుంది, తేన్పులు కూడా బాగా వస్తుంటాయి, తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణమవదు, ఛాతీ భాగంలో మంటగా అనిపిస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్‌ను నివారించడానికి మీ డైట్‌లో కొన్ని ఆహార పదార్థాలు, డ్రింక్స్ చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు.
ఫైబర్ రిచ్ ఫుడ్స్.. ప్రతిరోజు మనం తీసుకునే డైట్‌లో ఫైబర్ కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మనం తీసుకున్న ఆహారం జీర్ణం అయ్యేందుకు ఫైబర్ అవసరం. మనం తగితంత ఫైబర్ తీసుకుంటే అధిక బరువు, కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరం అవుతాయి. ఫైబర్ రిచ్ ఫుడ్స్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ డైట్ ఫైబర్ అధికంగా ఉండే ఓల్ ఓట్స్, రైడ్ రైస్, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు చేర్చుకోండి.




తేనె, నిమ్మరసం.. సిట్రస్ పండ్లు కొంతమంది వ్యక్తులలో యాసిడ్ రిఫ్లక్స్‌ను ప్రేరేపించినప్పటికీ, నిమ్మకాయను తక్కువగా తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. నిమ్మకాయ నీళ్లలో తేనె కలిపి తీసుకుంటే శరీరంలోని %జూం% స్థాయిని సమతుల్యం అవుతుంది, తద్వారా ఎసిడిటీ తగ్గుతుంది. లేదా భోజనానికి ముందు ఖాళీ కడుపుతో దీన్ని తాగితే.. యాసిడ్ రిఫ్లక్స్‌కు చెక్ పెట్టవచ్చు.



అల్లం టీ.. అల్లంటీ.. యాసిడ్ రిఫ్లక్స్ సహా అనేక జీర్ణ సమస్యలకు గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. అల్లం జీర్ణశయాంతర ప్రేగులలో మంటను తగ్గిస్తుంది, తద్వారా కడుపులోని యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి ప్రవహించకుండా చేస్తుంది. అల్లంలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. అజీర్తి సమస్యను కూడా దూరం చేస్తాయి. భోజనానికి ముందుగానీ, తర్వాత గానీ.. అల్లం టీ తాగితే.. జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది, యాసిడ్ రిఫ్లక్స్ తగ్గిస్తుంది, వికారంను నియంత్రిస్తుంది.



పైనాపిల్ జ్యూస్.. పైనాపిల్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి, యాసిడ్ రిఫ్లక్స్‌ను నివారిస్తాయి. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది అన్నవాహిక, కడుపు లైనింగ్‌ను సున్నితంగా చేస్తుంది, యాసిడ్ రిఫ్లక్స్ వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. భోజనం తర్వాత ఒక చిన్న గ్లాసు పైనాపిల్ జ్యూస్ తాగితే.. జీర్ణక్రియకు సహాయపడుతుంది. యాసిడ్ రిఫ్లక్స్ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.

# కిడ్నీల్లో రాళ్ళు తగ్గుతాయి..



మూత్రపిండాల్లో రాళ్ళు ఉంటే ఆ నొప్పి వర్ణనాతీతం. అనేక కారణాలతో ఈ సమస్య వస్తుంది. దీనికి ఆయుర్వేదంలో కొన్ని పరిష్కారాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం. కిడ్నీల్లో రాళ్ళు చిన్నగా ఉన్నా వాటితో పడే ఇబ్బంది మామూలుగా ఉండదు. ఇవి చిన్నగా ఉన్నప్పుడు వెంటనే తగ్గించుకోవచ్చు. అదే పెద్దగా ఉంటే సర్జరీతో తగ్గించుకోవచ్చు. కిడ్నీల్లో రాళ్ళ సమస్యని దూరం చేసేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అందుకోసం ఆయుర్వేద డాక్టర్ కె.కులుదమన్ ఓ కషాయం గురించి చెబుతున్నారు. అదేంటో తెలుసుకోండి.
కావాల్సిన పదార్థాలు.. సంగన్ ఆకులు 2 గ్రాములు, పచ్చి ఉల్లిపాయ 2 టేబుల్ స్పూన్ల తరుగు, వరి గడ్డి 2 గ్రాములు, నీరు 300 మిల్లీ లీటర్లు, తయారీ విధానం.. నీటిని బాగా మరిగించి అందులో సంగన్ ఆకులు, పచ్చి ఉల్లిపాయ, వరి గడ్డి వేసి మరిగించాలి. ఇవన్నీ కూడా ఆయుర్వేద షాపుల్లో దొరుకుతాయి. వీటిని వేసి మరిగించి 100 మిల్లీ లీటర్లు అయ్యే వరకూ మరిగించండి. ఆ తర్వాత వడకట్టండి. ఈ డ్రింక్ తాగడం కాస్తా ఘాటుగా ఉంటుంది. అయితే, దీనిని తాగడం వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది.



బెనిఫిట్స్.. ఈ డ్రింక్ తాగితే నొప్పి, మూత్ర విసర్జనలో ఇబ్బంది వంటి సమస్యలు తగ్గుతుంది. దీనిని తాగిన 2, 3 రోజుల తర్వాత మూత్రనాళంలో నొప్పి తగ్గుతుంది. కిడ్నీల్లోని స్టోన్స్ తగ్గుతాయి. దీంతో పాటు..నీరు ఎక్కువగా తాగాలి. మంచి హెల్దీ డైట్ తీసుకోవాలి. లిక్విడ్స్ ఎక్కువగా తీసుకోవాలి. వీటితో పాటు బరువు తగ్గాలి. ఇక కిడ్నీ స్టోన్స్‌కి ఏదైనా చిట్కా వాడాలనుకు న్నప్పుడు ఆయుర్వేద నిపుణులని కలిసి వారి సలహా ప్రకారమే తీసుకోవాలి.



# మందారపువ్వుతో టీ...

మందార పువ్వు మనందరికీ తెలిసిందే. దీనిని తీసుకోవడం వల్ల అధిక రక్తపోటును కంట్రోల్ చేసుకోవచ్చు అని చెబుతున్నారు ఆయుర్వేద డాక్టర్. మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. బెనిఫిట్స్.. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. రక్తపోటు.. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది.
ఇతర బెనిఫిట్స్.. మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నా రు నిపుణులు.
కావాల్సిన పదార్థాలు.. మందారపువ్వు, అర్జున బెరడు, బెల్లం పొడి, నల్లమిరియాలు, యాలకులు. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి.. దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.


# 100 ఏళ్లు గ్యారెంటీగా..!

బ్లూ జోన్‌లలో నివసించే వ్యక్తులు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల ప్రజల కంటే ఎక్కువ కాలం జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో నివసించే వారికి.. గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబె టిస్, అధిక బరువు వంటి సమస్య లు కూడా చాలా తక్కువగా ఉంటు న్నాయి. బ్లూ జోన్ ఏరియాలో చాలా మంది ప్రజలు 100 ఏళ్లకు పైగా ఆరోగ్యంగా జీవిస్తున్నారు. ఈ బ్లూ జోన్‌లో 5 ప్రదేశాలు ఉన్నాయి. గ్రీస్‌లోని ఇకారియా, జపాన్‌లోని ఒకినావా, ఇటలీ సార్డినియాలోని ఓగ్లియాస్ట్రా ప్రావిన్స్, కాలిఫోర్నియాలోని లోమా లిండాలోని సెవెంత్-డే అడ్వెంటిస్ట్ కమ్యూనిటీ, కోస్టారికాలోని నికోయా పెనిన్సులా ఈ బ్లూ జోన్ కిందకు వస్తాయి. బ్లూ జోన్‌లో నివసించే వ్యక్తుల ఆహార అలవాట్లు, కుటుంబం, సామాజిక వర్గాలతో సంబంధాలు, విశ్రాంతి వంటి కార ణాల వల్ల ఎక్కువ కాలం నివసిస్తున్నారని నిపు ణులు అంచనా



వేస్తున్నారు. బ్లూ జోన్‌లో నివ సించే.. ప్రజల ఆహార అలవాట్ల ఆధారంగా నేషనల్ జియోగ్రాఫిక్ ఫెలో, రచయిత డాన్ బ్యూట్నర్.. బ్లూ జోన్ డైట్‌ను ప్రతిపాదించారు. బ్లూ జోన్ డైట్‌లో ప్రధానంగా.. ఆ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తినే ఆహారాలు ఉంటాయి. ఇది యాక్టివ్ లైఫ్‌స్టైల్‌ను మెయింటేన్ చేయడా నికి, దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా.. నివసించడానికి ఇది సహాయ పడుతుంది. మాంసం, డైరీ ఉత్పత్తులు ఎక్కువగా ఉంటాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోరు. ఎక్కువగా పచ్చి ఆహార పదార్థాలకు ప్రాముఖ్యత ఇస్తుంటారు.

# సినిమా చిత్రం



## రజనీ, కమల్‌లా చిరు ఎందుకు చేయడం లేదు!


సీనియర్ హీరోలు చాలా వరకు తమదైన మార్కు సినిమాలతో బాక్సీఫీస్‌ని దుమ్ముదులిపేస్తున్నారు. రికార్డు స్థాయి వసూళ్లతో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ అభిమానుల్ని షాక్‌కు గురి చేస్తూ వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ %-%జైలర్%-% మూవీతతో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన విషయం తెలిసిందే. హిట్టు కొడితే చాలు అని చేసిన %-%జైలర్%-% రజనీకి తిరుగులేని విజయాన్ని అందించి కొత్తదారి చూపించింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో నెల్సన్ తెరకెక్కించారు. ఎలాంటి అంచనాలు లేకుండా తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ మూవీ రజనీ కెరీర్‌లోనే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. రజనీ మేనిరిజమ్స్, రజనీ మార్కు మెరుపులతో రూపొందిన ఈ సినిమా రికార్డు స్థాయిలో బాక్సాఫీస్ వద్ద రూ.650 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించింది. అదే ఊపుతో రజనీ చేసిన %-%వేట్టయాన్%-% ఆ స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా వసూళ్ల పరంగా కూడా - జైలర్%-%ని అధిగమించలేకపోయింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి లోకేష్ కనగరాజ్ నెల్సన్ - జైలర్ 2%-% చిత్రాలపై పడింది. ఈ రెండు సినిమాలపై భారీ క్రేజ్ ఏర్పడింది. రెండింటిలోనూ రజనీ తన ఏజ్‌కు తగ్గ క్యారెక్టర్‌లో పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఏజ్‌కి తగ్గ కథలని, పాత్రలని ఎంచుకుంటూ రజనీ తన మార్కు స్టైల్‌తో బ్లాక్ బస్టర్లని దక్కించుకుంటున్నాడు. ఇదే ఫార్ములాని కమల్ హాసన్ కూడా ఫాలో అవుతున్నాడు. కమల్ హాసన్ విశ్వరూపం 2 తరువాత ఒక్క హిట్‌ని అందుకోలేకపోయారు. రెగ్యులర్ హీరో పాత్రల్లో నటిస్తూ చేసిన సినిమాలేవీ ఆడకపోవడంతో కొత్తగా ట్రై చేయాలని నిర్ణయిం చుకున్నారు. అప్పుడే తన ఏజ్‌కు తగ్గ పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నారు. అలా నిర్ణయించుకుని చేసిన సినిమా %-%విక్రమ్%-%. ఏడుపదుల వయసులో తన వయసుకు తగ్గ పాత్రలో కమల్ చేసిన ఈ మూవీ రికార్డు స్థాయి విజయాన్ని అందించి కమల్ కు సరికొత్త ఉత్సాహాన్ని అందించింది. విక్రమ్ అందించిన ఉత్సాహంతో కమల్ ఇప్పుడు శింబుతో కలిసి %-%థగ్ లైఫ్ చేస్తున్నాడు. చిరు కూడా ఇదే ఫార్ములాని ఫాలో అయిపోయి సరికొత్త యాక్షన్ డ్రామాలకు తెరలేపాలని ఫ్యాన్స్‌తో పాటు సినీ లవర్స్ చాలా కాలంగా కోరు కుంటున్నారు. కానీ చిరు మాత్రం ఇప్పటికీ తన ఏజ్‌కు తగ్గ పాత్రలు చేయకుండా నేలవిడిచి సాము చేస్తున్నారు. ఇప్పటికైనా కమల్, రజనీలని ఫాలో అయితే కెరీర్ మరింత ఊపందుకుంటుందని, మరిన్ని కొత్త కథలు తెరపైకొస్తాయని ఇండస్ట్రీ వర్గాలు, సినీ లవర్స్ ఫీలవుతున్నారు. మరి చిరు అటు వైపుగా అడుగులు వేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే. ప్రస్తుతం చిరు %-%విశ్వంభర%-%లో నటిస్తున్నారు.

## ఆసక్తి పెంచుతున్న బకాసుర రెస్టారెంట్




టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. బకాసుర రెస్టారెంట్ పేరుతో ఓ హంగర్ కామెడీ మూవీ చేస్తున్నాడు ప్రవీణ్. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో వైవా హర్ష టైటిల్ రోల్ పోషిస్తుండగా, షైనింగ్ ఫణి కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొన్నాళ్ల ముందట ప్రవీణ్ తర్వలోనే బకాసుర అనే పేరుతో రెస్టారెంట్ ను స్టార్ట్ చేయనున్నాడని వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఆల్రెడీ యాక్టర్ గా బిజీగా ఉన్న ప్రవీణ్ కు రెస్టారెంట్ ను స్టార్ట్ చేసి, దాని బాధ్యతలు తీసుకునేంత టైముందా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో ఆ విషయంపై క్లారిటీ వచ్చేసింది. అయితే ప్రవీణ్ రెస్టారెంట్ స్టార్ట్ చేయడం లేదు. బకాసుర రెస్టారెంట్ అనే పేరుతో సినిమాను చేస్తున్నాడు. అందులో ప్రవీణ్ హీరోగా నటిస్తున్నాడనేది అసలు మ్యాటర్. తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ లో ప్రవీణ్ వంట చేస్తూ పెద్ద గెరిటతో కనిపించగా, పక్కన విచిత్ర ఆకారాల్లో వైవా హర్ష, షైనింగ్ ఫణి కనిపించి పోస్టర్ ను మరింత ఇంట్రెస్టింగ్ గా మార్చారు. అదే పోస్టర్ లో పాడుబడిన పాత బంగళా, మోడుబోయిన చెట్టు చూస్తుంటే సినిమాలో హర్రర్ ఎలిమెంట్స్ కూడా ఉన్నట్టు అర్థమవుతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా, ఆ లుక్ అందరినీ ఆకట్టుకుంటుంది. బకాసుర రెస్టారెంట్ సినిమాతో ప్రవీణ్ లోని కొత్త యాంగిల్ ను అందరూ చూస్తారని అందరూ చెప్పుకుంటున్నారు. హంగర్ కామెడీ అనే కొత్త కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని వర్గాల ఆడియన్స్ ను ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ చెప్తోంది. బకాసుర రెస్టారెంట్ అనే సినిమాతో ఎస్‌జె శివ దర్శకుడిగా పరిచయం కానుండగా, ఈ సినిమాను ఎస్‌జె మూవీస్ బ్యానర్ లో లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి నిర్మిస్తున్నారు.

## మహాభారత్ వర్సెస్ మహాభారత్ తప్పదా?



మన ఇతిహాసాల నేపథ్యంలో ఇప్పటి వరకు ఎన్నో సినిమాలొచ్చాయి. అయితే - మహాభారత్ - ఇప్పటికీ ప్రత్యేకమే. దీన్ని మారుతున్న టెక్నాలజీని జోడించి హాలీవుడ్ స్థాయిలో తెరపైకి తీసుకురావాలని ప్రయత్నాలు మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కథతో ఓ భారీ కాన్వాస్‌పై సినిమా చేయాలని ఉందని, దీంతో మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలని యావత్ ప్రపంచాపికి తెలియజెప్పాలని ఉందని స్టార్ డైరెక్టర్ రాజమౌళి ఇప్పటికే ప్రకటించారు. అయితే దానికి ఇంకా సమయం ఉందని, అది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని కూడా వెల్లడించారు. అయితే జక్కన్న తరహాలోనే - మహాభారత్ - తనకు డ్రీమ్ ప్రాజెక్ట్ అని తాజాగా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ ప్రకటించడం సరికొత్త చర్చకు తెరలేపింది. ఇటీవల ఓ మీడియాకు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అమీర్‌ఖాన్ మహాభారత్ - ప్రాజెక్ట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. - మహాభారత్ - ను రూపొందించడం తన కళ అన్నారు. అంతే కాకుండా తనకున్న అతిపెద్ద ఆశయాల్లో ఇది కూడా ఒకటన్నారు. భారతీయ ఇతిహాసానికి ప్రాణం పోయాలన్నది తన కల అన్నారు. ఈ ఏడాది దీనికి సంబంధించిన పనులను ప్రారంభించాలనుకుంటున్నాను. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో మొత్తం కథని చూపించలేం. అందుకే దీన్ని సిరీస్‌లుగా రూపొందించాలని నిర్ణయించుకున్నాను. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోనిఎంతో మంది దర్శకులు దీని కోసం పనిచేయనున్నారు. స్టోరీ రాసుకున్న తరువాత పాత్రలకు ఏ నటీనటులు సరిపోతారో చూసుకుని ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా? లేదా అనేది తరువాత ఆలోచిస్తాను - అన్నారు. దాదాపు రూ.1000 కోట్లతో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే అమీర్ - మహాభారత్ -కు టైమ్ పట్టేలా కనిపిస్తోంది. స్క్రిప్ట్ వర్క్ కోసమే సంవ త్సరాలు సమయం తీసుకోబోతున్నట్టుగా స్పష్టమవుతోంది. పురాణాలని తిరగేసి ఆ తరువాతే కథని సిద్ధం చేస్తారట. అయితే అమీర్ ఖాన్ - మహాభారత్ - యావత్ ఇండియన్స్ ని ఆకట్టుకునే స్థాయిలో ఉంటుందా? అన్నది ఇప్పుడు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తోంది. రాజమౌళి అయితే బాగుంటుందని, బాలీవుడ్ వాళ్లకు పురాణాలని తెరకెక్కించడంలో అంత పట్టుఉండదని ఇటీవల వచ్చిన - ఆదిపురుష్%-%తో తేలిపోయిందని ఇన్ సైడ్ టాక్. అంతే కాకుండా అంతా రీసెర్చ్ చేసి అమీర్‌ఖాన్ - మహాభారత్ - ను మొదలు పెట్టే సమయానికిరాజమౌళి కూడా మొదలు పెట్టేస్తాడని, అప్పుడు రెండు మహాభారత్‌ల మధ్య పోటీ అనివార్యం అని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తోంది. అంతే కాకుండా ఇటవల రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్‌ని స్క్రీన్‌ప్లే కోసం అమీర్ ఖాన్ కలిశారట. తరువాత ఎందుకో అంతగా ఆసక్తిని చూపించలేదట. దాంతో తను కూడా ఆసక్తి చూపించలేదని తెలిపారు. అయితే రాజమౌళి కూడా మహాభారత్ చేయాలనే ఆలోచనలో ఉన్నందునే అమీర్ మరోసారి విజయేంద్ర ప్రసాద్‌ని కలవడానికి ఇష్టపడలేదని ఇన్ సైడ్ టాక్. అమీర్ తను రూపొందించనున్న - మహాభారత్ - లో తనే కృష్ణుడిగా నటించనున్నాడట, అయితే జక్కన్న మహాభారత్‌లో మాత్రం అదే పాత్రని మహేష్ బాబుతో చేయించాలనుకుంటున్నారట.

## ప్రభాస్ 'స్పిరిట్' కౌంట్‌డౌన్:

## లైనప్‌లో మార్పు లేదు!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాల కోసం అభిమానులు ఏ స్థాయిలో ఎదురుచూసగున్నారో.ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతని లైనప్‌లో 'ది రాజా సాబ్', 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలు ఉన్నాయి.


'స్పిరిట్' సినిమా కోసం ఫ్యాన్స్ ఎక్కువగా ఎగ్జైట్ అవుతున్నారు. సందీప్ రెడ్డి వంగ డైరెక్షన్‌లో తెరకెక్కే ఈ కాప్ యాక్షన్ డ్రామా, ప్రభాస్‌ను ఇంటెన్స్ రోల్‌లో చూపించనుంది. ఈ సినిమా షూటింగ్, రిలీజ్ గురించి అభిమానుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. అయితే, లైనప్‌లో మార్పులు ఉంటాయనే రూమర్స్ ఫ్యాన్స్‌ను కొంత టెన్షన్‌లో పడేశాయి. 'ది రాజా సాబ్' సినిమా షూటింగ్ దాదాపు పూర్తయింది, ఇది సెప్టెంబర్ 2025లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ హారర్ కామెడీ జోనర్‌లో మారుతి డైరెక్షన్‌లో వస్తున్న సినిమా, ప్రభాస్‌ను డబుల్ రోల్‌లో చూపిస్తుంది. ఆ తర్వాత 'ఫౌజీ' హను రాఘవపూడి డైరెక్షన్‌లో 1940ల నేపథ్యంలో రూపొందుతోంది. ఈ యాక్షన్ డ్రామా 2026లో రావొచ్చు. ప్రభాస్ షెడ్యూల్ బిజీగా ఉండటంతో 'స్పిరిట్' ఆలస్యం అవుతుందని కొందరు అనుకున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభాస్ లైనప్ గురించి తాజా అప్‌డేట్ బయటకొచ్చింది. నిర్మాత భూషణ్ కుమార్ 'స్పిరిట్' సినిమా గురించి కీలక సమాచారం షేర్ చేశాడు. ఈ సినిమా షూటింగ్ మరో 2-3 నెలల్లో మొదలవుతుందని, అంటే జూలై లేదా ఆగస్టు 2025లో స్టార్ట్ అవుతుందని కన్ఫర్మ్ చేశాడు.

అలాగే, ప్రభాస్ సినిమాల లైనప్‌లో ఎలాంటి మార్పులు లేవని, 'ది రాజా సాబ్', 'ఫౌజీ' తర్వాత 'స్పిరిట్' రాబోతుందని క్లారిటీ ఇచ్చాడు. ఈ అప్‌డేట్‌తో ఫ్యాన్స్‌లో టెన్షన్ తగ్గి, ఎగ్జైట్‌మెంట్ మళ్లీ పెరిగింది. 'స్పిరిట్' సినిమా టీ సిరీస్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. సందీప్ రెడ్డి వంగ స్టైల్‌లో ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్‌తో నిండి ఉంటుందని అంటున్నారు.

ఈ సినిమాలో ప్రభాస్ స్టైలిష్ కాప్ రోల్‌లో కనిపించనున్నాడు. హీరోయిన్‌గా ఒకరిద్దరు పేర్లు వినిపిస్తున్నా ఇంకా ఫైనల్ కాలేదు, విలన్‌గా అర్జున్ రాంపాల్ నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా 2026 సమ్మర్‌లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ ఫ్యాన్స్ 'స్పిరిట్' కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా, ప్రభాస్ లైనప్‌లో మార్పులు లేవని, 'స్పిరిట్' షూటింగ్ త్వరలో మొదలవనుందని తెలియడంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. 'ది రాజా సాబ్', 'ఫౌజీ' తర్వాత 'స్పిరిట్'తో బాక్సాఫీస్ షేక్ చేయడానికి ప్రభాస్ సిద్ధమవుతున్నాడు. మరి ఈ సినిమా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.




## ఆషిష్ దేత్తడి ఫస్ట్ లుక్.. మాసీవ్ అండ్ ఇంట్రెస్టింగ్




సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తమశ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న 60వ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. తమ వారసుడు ఆశిష్ హీరోగా అత్యంత భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. రౌడీ బాయ్స్ మూవీతో హీరోగా పరిచయమైన ఆశిష్ తరువాత %-%లవ్ మీ%-% పేరుతో హారర్ థ్రిల్లర్‌లో నటించడం, అది ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని మెప్పించలేకపోవడం తెలిసిందే. దీంతో కొంత విరామం తీసుకున్న ఆశిష్ సరికొత్త కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలనే ఉద్దేశ్యంతో కొత్త కథను ఎంచుకున్నాడు. వెర్సటైల్ క్యారెక్టర్లతో హీరోగా తనకంటూ ప్రత్యేతను చాటుకోవాలని తొలి సినిమా నుంచి ప్రయత్నాలు చేస్తున్న ఆశిష్ తాజాగా మన కల్చర్‌ని రిప్రజెంట్ చేసే కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ మూవీకి ఆదిత్య రావు గంగసాని దర్శకత్వం వహిస్తుండగా ఇందులో ఆశిష్ అత్యంత సహజత్వంతో సాగే స్ట్రీట్ డ్రమ్మర్‌గా నేటీవిటీకి చాలా దగ్గరగా ఉన్న క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. ఆశిష్ మూడవ ప్రాజెక్ట్‌గా తెరపైకి వస్తునక్న ఈ మూవీని దిల్ రాజు, శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. %బాశ్రీంశీ =ఝు౧% - తక్కువ అంచనా వేయొద్దు.. నాని వన్ లైనర్స్ ఎవరికోసం..? విభిన్నమైన కథ, కథనాలతో ఆశిష్‌ని హీరోగా, నటుడిగా నిలబెట్టే రూటెడ్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్‌ని మేకర్స్ గురువారం విడుదల చేశారు. హీరో ఆశిష్ పుట్టిన రోజుని పురస్కరించుకుని ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి %-%దేత్తడి%-% అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. ఇక ఫస్ట్ లుక్‌లో హీరో ఆశిష్ టైటిల్‌కు తగ్గట్టుగానే మాసీవ్ క్యారెక్టర్‌లో స్ట్రీట్ డ్రమ్మర్‌గా కనిపించడంఅందరిని ఆకట్టుకుంటోంది. ఆశిష్ మాసీవ్ లుక్‌లో డ్రమ్మర్‌గా కనిపిస్తున్న తీరు ప్రాజెక్ట్‌పై అందరిలోనే ఆసక్తిని రేకెత్తిస్తోంది. టైటిల్‌తో పాటు క్యాప్షన్ కూడా ఇంట్రెస్ట్‌ని క్రియేట్ చేస్తోంది. %-%గాడ్ ఘటీతో ఘటీ మగర్ నవాబి నా ఘటీ%-% అనే క్యాప్షన్‌ని చూస్తుంటే ఈ సారి ఆశిష్ పక్కా రూటెడ్ స్టోరీతోకంటెంట్ రా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని స్పష్టమవుతోంది. అంతే కాకుండా ఆశిష్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్, క్యాప్షన్‌ని బట్టి ఈ మూవీ పక్కా తెలంగాణ స్లాంగ్‌తో సాగుతుందని తెలుస్తోంది. తెలంగాణ నేపథ్య కథలతో విజయాలు అందుకుంటున్న దిల్ రాజు మరో సారి అదే స్లాంగ్‌ని, అదే నేపథ్యాన్ని ఆశిష్ కోసం ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. ఇండియన్ సినిమాల్లో ఇంత వరకు ఎవరూ టచ్ చేయని నేపథ్యంలో రానున్న ఈ మూవీ ఆశిష్‌కు హీరోగా సరికొత్త ఇమేజ్‌ని అందించడం ఖాయం అని మేకర్స్ భావిస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో విభిన్నమైన కథగా రూపొందనున్న ఈ మూవీ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .